పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులు

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నల్లబెల్లి, జూన్ 13: అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. మండలంలోని సర్కారు బడులకు ప్రభుత్వం రూ. 16 లక్షల నిధులు మంజూరు చేయగా, ఏ ఒక్క పని పూర్తి కాలేదు. దీంతో అదనపు కలెక్టర్ మూడుచెక్కలపల్లె, ముచ్చింపుల తండా, నారక్కపేటలోని ప్రభుత్వ పాఠశాలలను గురువారం తనిఖీ చేశారు. స్కూళ్లు ప్రారంభం అయినందున పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ చందర్, నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో నర్సింహమూర్తి, ఏసీఎం సునీత, ఎంపీవో కూచన ప్రకాశ్, ఏఈ సదయ్య, వీవో అధ్యక్షురాలు ధరావత్ రోజ, హెచ్ఎం మల్లయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి'

ఖిలా వరంగల్ : బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా కలెక్టరేట్‌లో గురువారం ముస్లిం మత పెద్దలు, మున్సిపల్, పంచాయతీ, పోలీసు అధికారులతో సమీక్షించారు. వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలన్నారు. పండుగ కోసం వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. సమీక్షలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సౌజన్య, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, ఆర్డీవో సిడాం దత్తు, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2, 3 ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా(హనుమకొండ)లో అర్హులైన వంద మంది మైనార్టీ అభ్యర్థుల (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు) నుంచి గ్రూప్-2, 3లో ఉచిత శిక్షణకు ఈ నెల 14 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మీన శ్రీను తెలిపారు. 45 రోజుల ఉచిత శిక్షణ ఇస్తామని, వివరాలకు జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి కార్యాలయం లేదా 73309 90322 సెల్‌నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మౌలిక వసతుల కోసం నిధుల మంజూరు

పాఠశాలను పరిశీలిస్తున్న డీటీడీవో

పల్లబెల్లి, జూన్ 13 : మౌలిక వసతులు కల్పించేందుకు నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని డీటీడీవో సౌజన్య అన్నారు. మూడుచెక్కలపల్లెలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ప్రధానంగా పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలల మరమ్మతులు, కిటికీలు, తలుపుల ఏర్పాటు, సుందరీకరణ లాంటి సమస్యలను గుర్తించారు. నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తానని చెప్పారు. ఆమె వెంట డీఈ చందర్, హెచ్ఎం సాంబయ్యనాయక్ ఉన్నారు.

సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

హనుమకొండ, జూన్ 13 : ఈ నెల 16న జరుగనున్న సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష ఉదయం 9:30 నుంచి 11:30గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 4:30 గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులను ఉదయం పరీక్షకు 9 నుంచి, మధ్యాహ్నం పరీక్షకు 2గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల కోసం బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో ఈ పరీక్షకు హాజరుకానున్న 4,730 మంది అభ్యర్థులకు నగరంలో 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో యూపీఎస్‌సీ అబ్జర్వర్ హరిహరరథ్, కాజీపేట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఎం ధరంసింగ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Pillalamarri Radha, W/o: Mallesh, D/o: Gujjeti Rajaiah, Age: 45 years, Occ: House wife, R/o: H.No. 2-76, Motlapalle, Warangal dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

The Open place related to GWMC H.No. 62-1-30 (Part), to an extent of 121.00 square yards and 1/2 common Passage of 55.00 Square yards, within the boundaries

East: H.No. 62-1-29 of Sirimalle Satheesh
West: H.No. 62-1-33 of Paidipala Srinivas
North: H.No. 62-1-31 of Paidipala Saraiah
South: H.No. 62-1-30 (Part) of Donor gifted to G. Matramulu & Common Passage,

Date: 10-06-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

పర్యావరణాన్ని రక్షించాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : సమర్థవంతమైన విధి విధానాలతో పర్యావరణాన్ని పరిరక్షించాలని రసాయన శాస్త్ర విశ్రాంత ఆచార్య సోమశ్రీహరి అన్నారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో విభాగాధిపతి ఆచార్య సవితా జ్యోత్స్న సారథ్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు 3 వారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 'పర్యావరణ కాలుష్యం' అనే అంశంపై మాట్లాడారు. ముఖ్యంగా వ్యవసాయంలో పరిమితికి మించి రసాయనాల వాడకం, గృహ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం, ఉపాధి, వ్యవసాయం పేరుతో అడవిని నాశనం చేయడం, నగరాలు, పట్టణాల్లో చెట్లను పెంచకపోవడం, ఆధునిక యంత్రాలు, వాహనాల ద్వారా వచ్చే ధ్వని, వాయు కాలుష్యం మానవ జీవనంపై అత్యంత ప్రభావం చూపెడుతున్నదని పేర్కొన్నారు.

శివనగర్‌లో చోరీ

ఖిలా వరంగల్, జూన్ 13 : మాజీ డిప్యూటీ మేయర్ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. శివనగర్‌కు చెందిన మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య ఇంట్లోని పెంట్‌హౌస్‌లో తన కూతురు సుహాసిని, అల్లుడు నాగరాజు నివాసముంటున్నారు. కొంతకాలంగా కూతురు ఆరోగ్యం సరిగా ఉండడం లేదు. దీంతో ఆమె రాత్రి గ్రౌండ్ ఫ్లోర్‌లోని తన తల్లిదండ్రుల వద్దకు వెళ్తుంది. ఈ క్రమంలో బుధ వారం అర్ధరాత్రి దొంగలు పెంట్ హౌస్‌లోకి చొరబడి సెల్ఫ్‌లోని 16.5 తులాల బంగారు ఆభరణాలు, రూ. 5,500 నగదును అపహరించారు. ఉదయం బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సెంట్రల్ జోన్ డీసీపీ బారితో పాటు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

CHANGE OF NAME

★I, SHARMIN SHAMSHUDDIN, R/o. 8-9-183, Polavari Street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHARMIN DHANANI, Daughter of Shamshuddin Sultan Ali.
NT-333711

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- సంఘటితంగా ఉంటేనే సమస్యల పరిష్కారం
- మీలో ఒకడిగా కష్టాల్లో పాలు పంచుకుంటా..
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ, జూన్ 13 : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో హమాలీల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా, లేకున్నా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో జిల్లాలో కార్మిక సంఘం భవన నిర్మాణానికి భూమి కేటాయించామని తెలిపారు. గతంలో మే నెలలో కార్మికుల ఉత్సవాలను 30 రోజులు నిర్వహించామని, ఈ సంవత్సరం ఎన్నికల కోడ్ వల్ల మూడు రోజులు మాత్రమే నిర్వహించామన్నారు. కేసీఆర్ కార్మికుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు రూపొందించారని, 33 జిల్లాల్లో కార్మిక భవన నిర్మాణాల కోసం భూమిని కేటాయించారన్నారు. ఉచిత హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు, పిల్లల చదువుల కోసం, ఆర్థిక అవసరాలు తీర్చడానికి ఎంతగానో ఈ సంఘాలు ఉపయోగపడతాయన్నారు. ఆటో, తాపీ మేస్త్రీ, భవన నిర్మాణం, రిక్షా, పేపర్ బాయ్స్, షాప్‌లు, హోటల్స్‌లో పనిచేసే కార్మికులు ఇలా అనేక సంఘాలతో మమేకమై పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. కార్మికులకు అండగా ఉండి, కుటుంబ సభ్యుడిలా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సంజీవ్, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షుడు గొంగళ్ల వెంకన్న, కార్యదర్శి సన్నబోయిన రవి, కార్యవర్గ సభ్యులు మల్లేశ్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండ య్య, యాకయ్య, అంజయ్య, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం

సమస్యలపై చర్చిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

వర్ధన్నపేట, జూన్ 13: ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అప్పారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్ ఎంపీపీ సోమలక్ష్మి ఎంపీడీవో జి.వెంకటరమణతో కలిసి సమీక్షించారు. పాఠశాలలపై ఎంఈవో మాట్లాడుతుండగా.. సర్కారు బడుల్లో సౌకర్యాలు లేవని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, వ్యవసాయ శాఖ సమీక్షలో రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ సమీక్షలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ లేదన్నారు. చిన్నారుల సంఖ్యను కేవలం రిజిస్టర్లకే పరిమితం చేస్తూ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సీడీపీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సభ జరుగుతున్న సమయంలో అధికారులు సెల్‌ఫోన్లు చూస్తుండడంతో ఎంపీపీ, సభ్యులు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల క్రీడా పోటీలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రీడా పోటీలు గురువారం మొదలయ్యాయి. వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ క్రీడలను ప్రారంభించారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ నుంచి ఆర్ట్స్ కాలేజ్ వరకు రన్ నిర్వహించారు. తొలిరోజు క్రికెట్, చెస్ పోటీలు జరిగాయి. ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన క్రికెట్ పోటీల్లో ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఐటీఐ దరఖాస్తులకు నేడు ఆఖరు

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : ఐటీఐలలో అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈ నెల 14 అని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ జూమ్లానాయక్ తెలిపారు. వివరాలకు www.iti.telangana.gov.in పోర్టల్‌ను సంప్రదించాలని కోరారు.

నీట్ అవకతవకలపై విచారణ జరపాలి

ఖిలా వరంగల్, జూన్ 13: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్ డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షల తీరుకు వ్యతిరేకంగా గురువారం శివనగర్ అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ, అభిరామ్, రాజు, సంతోష్, రమేశ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

18న జేఈఈ అభ్యర్థులకు ఓపెన్‌హౌస్ ఈవెంట్

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : జేఈఈ-2024లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ ఈ నెల 18న నిట్ క్యాంపస్‌లో ఓపెన్ హౌస్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. దీన్ని https://www.youtube.com/live/huhxcgI3fY లో ప్రత్యక్ష ప్రసారం చేశామన్నారు. నిట్‌లో అందుబాటులోని పాఠ్యాంశాలు, ప్లేస్‌మెంట్, పరిశోధనా అవకాశాలు, డిపార్ట్‌మెంటల్ వనరుల గురించి తెలుసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు.

విద్యుత్ తీగలు తెగిపడి చెలరేగిన మంటలు

వర్ధన్నపేట, జూన్ 13: విద్యుత్ తీగలు తెగిపడడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగిన ఘటన గురువారం ఇల్లంద శివారు కడారిగూడెం రోడ్డులో జరిగింది. గురువారం ఉదయం ఇల్లంద-కడారిగూడెం ప్రధాన రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. సరఫరా ఉండడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సరఫరాను నిలిపివేశారు. ఎలాంటి నష్టం జరుగకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు సాయంత్రం వరకు విద్యుత్‌ను పునరుద్ధరించారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

ఐనవోలు, జూన్ 13: మిషన్ భగీరథ నల్లాల ఇంటింటా సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ వి.శ్రీనివాసరావు సూచించారు. మండలకేంద్రంలో జరుగుతున్న ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాల సర్వేను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సునీతతో కలిసి గురువారం పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సర్వేలో భాగంగా ప్రతి ఇంటింటి కచ్చితంగా వెళ్లి.. నల్లాలు ఉన్నది, లేనిది గుర్తించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏఈ రవికుమార్, కార్యదర్శులు వెంకటకిశోర్, వేణు, ఎన్యుమరేటర్లు ఎలేంద్ర, అనిత, రాజేశ్వరి, సమ్మక్క, పద్మ, రేణుక, కారోబార్లు షబ్బీర్ పాల్గొన్నారు.

ఓపెన్ పదోతరగతి, ఇంటర్ ఫలితాల విడుదల

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాలను టోస్ డైరెక్టర్ పీవీ శ్రీహరి విడుదల చేశారని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు తెలిపారు. రీకౌంటింగ్ పదో తరగతికి రూ.350, ప్రతి సబ్జెక్టుకు రీవెరిఫికేషన్ రూ.1200 ప్రతి సబ్జెక్టుకు ఇంటర్ రీకౌంటింగ్ రూ.400, ప్రతి సబ్జెక్టుకు రీవెరిఫికేషన్ రూ.1200 కట్టాలని శంకర్‌రావు చెప్పారు. అలాగే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 27 వరకు మీసేవ కేంద్రాల్లో ఫీజు చెల్లించాలని, అదేవిధంగా పరీక్షా ఫలితాలను www.telanganaopenschool.org ద్వారా తెలుసుకోవాలని, మరిన్ని వివరాలకు 80084 03631, 9396337572లో సంప్రదించాలని కోరారు.

బెటాలియన్ తనిఖీ

సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిఖీ

కరీమాబాద్, జూన్ 13: వార్షిక తనిఖీల్లో భాగంగా మామునూరులోని నాలుగో బెటాలియన్‌ను గురువారం టీజీ ఎస్పీ బెటాలియన్స్ డీఐజీ సిద్దిఖీ సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది కవాతును వీక్షించారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిఖీ మాట్లాడుతూ బెటాలియన్ రికార్డుల నిర్వహణ బాగుందన్నారు. బెటాలియన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. కార్యక్రమంలో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అన్వేషిని, ఆర్ఐలు శోభన్, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అశోక్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

లోకో పైలట్లు సమష్టిగా కృషి చేయాలి

కాజీపేట, జూన్ 13 : రైల్వేలోని లోకో పైలట్ల హక్కుల సాధనకు అన్ని రైల్వే జోన్ల కార్మికుల సమష్టిగా ఉండాలని (ఏఎల్ఆర్ఎస్ఏ) ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు గోవిందరాజులు, ఏవీఎస్ఎన్ మూర్తి అన్నారు. సదరన్ రైల్వే లోకో పైలట్లు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా కాజీపేట క్రూ లాబీ ముందు లోకో పైలట్లు గురువారం సంఘీభావం తెలిపారు. ఏఎల్ఆర్ఎస్ఏ నాయకులు సుధీర్ కేసీ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

ఆశకార్యకర్తల ధర్నా

ఖిలా వరంగల్, జూన్ 13: ఆశ కార్యకర్తకు పరీక్షలు పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ వర్కర్లు ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలు పొంది, రిజిస్టర్లు రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ నమోదు చేయడంతో పాటు మందులను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. 2023 జూన్ 5న జరిగిన ఆశ వర్కర్ల టెలికాన్ఫరెన్స్‌లో నాటి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షల పేరుతో సమస్యలు తీసుకొస్తుందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో రాణి, ఉషారాణి, సుజాత, మాధవీలత, పద్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంపులోకి దూసుకెళ్లిన లారీ

హసన్‌పర్తి, జూన్ 13: అదుపు తప్పిన రెడిమిక్స్ లారీ పెట్రోల్ పంపులోకి దూసుకెళ్లిన ఘటన హసన్‌పర్తిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. హనుమకొండ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న రెడిమిక్స్ లారీ హసన్‌పర్తిలోని పెట్రోల్ పంపు వద్దకు చేరుకోగానే ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపుతప్పి పెట్రోల్ పంపులోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం లారీని క్రేన్‌తో తరలించారు.

ఫిజిక్స్ విభాగాధిపతిగా మంజుల

బాధ్యతలు స్వీకరిస్తున్న మంజుల

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : కేయూ ఫిజిక్స్ విభాగ నూతన అధిపతిగా మంజుల గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మంజుల 2010లో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా, 2019-2021 వరకు భౌతికశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా పనిచేశారు. 22కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఉత్తమ ఎన్‌సీసీ ఆఫీసర్, అంతర్జాతీయ ఉత్తమ పరిశోధన పత్ర అవార్డులు పొందారు.

ఈదురు గాలులతో కూడిన వర్షం

నర్సంపేటలో నీట మునిగిన కాలనీ

నర్సంపేట/వర్ధన్నపేట, జూన్ 13: నర్సంపేట పట్టణంలో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు గంటపాటు దంచికొట్టింది. దీంతో తీవ్ర ఎండ, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగింది. పట్టణంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపునీరు ప్రవహించింది. కాగా, రైతులు షాపుల్లో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. అలాగే, వర్ధన్నపేట మండలంలోని అంబేద్కర్‌నగర్ సమీపంలో పిడుగుపాటుకు ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. మాగి వంశీ(23), బంగారి హనుమాన్(16) గ్రామ సమీపంలోని క్రీడా మైదానంలో సేద తీరేందుకు వెళ్లారు. సాయంత్రం పిడుగు పడడంతో వంశీకి స్వల్ప, హనుమాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వంశీకి వర్ధన్నపేటలో, హనుమాన్‌కు వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స అందిస్తున్నారు.

కమలాపూర్ : గోపాల్‌పూర్‌లో ఇంటిపై కూలిన చెట్టు

కమలాపూర్/శాయంపేట : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఓ ఇంటి పైకప్పు ఎగిరిపోయి గోడలు కూలిపోయాయి. పెద్ద చెట్టు కూలడంతో మరో ఇల్లు ధ్వంసమైంది. శాయంపేట మండలంలో కురిసిన వాన పత్తికి ఊపిరినిచ్చింది. కొద్దిరోజులుగా వానలు లేకపోవడంతో పత్తి విత్తనాలు ఎండిపోతున్నాయి. ఈ క్రమంలో వర్షం కురవడంతో పత్తి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పోగుంటలు పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. గాలి దుమారంతో కొత్తగట్టు సింగారం సమీపంలో జాతీయ రహదారిపై చెట్టు విరిగిపడింది.

వాహన షెడ్‌ను తనిఖీ చేస్తున్న మేయర్ గుండు సుధారాణి

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

మేయర్ సుధారాణి ■ వాహనాల రిపేరింగ్ షెడ్ తనిఖీ

వరంగల్, జూన్ 13 : మూలనపడ్డ వాహనాల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బాలసముద్రంలోని వాహన మరమ్మతుల షెడ్‌ను తనిఖీ చేశారు. మరమ్మతుల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో 44 వాహనాల మరమ్మతుల్లో జాప్యం జరిగిందని అధికారులు ఆమెకు వివరించారు. వాహనాలు షెడ్‌లో ఉంటే చెత్త సేకరణపై ప్రభావం పడుతున్నదన్నారు. స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన సెకండ్ ట్రాన్స్‌స్టేషన్‌లో రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ సంజయ్‌కుమార్, డీఈ సంతోష్‌బాబు, ఏఈలు మేనక, సంతోష్ పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ మిషన్ డైరెక్టర్‌ను కలిసిన కమిషనర్

వరంగల్, జూన్ 13 : స్మార్ట్‌సిటీ మిషన్ డైరెక్టర్, జాయింట్ సెక్రటరీ కునాల్ కుమార్‌ను గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే కలిశారు. గురువారం ఢిల